



# నవభూమి

# నల్లగొండ

అనుబంధం

28 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# 2,3 రోజుల్లో సహాయక చర్యలు పూర్తి

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి







**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** దేశంలోనీ నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సోరంగ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంతరావు,తోకలిసి, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు. రెండు మూడు నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగ పనులను ప్రారంభించడం తన దృఢ సంకల్పం అని వివరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాన్వేషణను ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సోరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు ఆర్మీ ,నేవీ,ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ, కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయం తో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, టిబియం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటికి తేవడం జరుగుతుందని, తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించు కుంటూ, వారి సలహాలు సూచనలు తీసు కుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు, తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని,సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వాహణ శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్ కర్నూలు కలెక్టర్ బాధవత్ సంతోష్ జిల్లా, టి.ఎస్. ఎస్. పి.డి. సి.ఎల్. సి.యం. డిముషారాఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెనీ ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెనీ బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు

# సెంట్రల్ యూనివర్సిటీలో కుప్పకూలిన భవనం

- పడిపోయిన నిర్మాణంలో ఉన్న పరిపాలనా భవనం స్లాబ్
- గాయపడిన కార్మికుడిని ఆసుపత్రికి తరలింపు
- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27:** గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో నిర్మాణంలో ఉన్న భవనం కుప్పకూలింది. పరిపాలన విభాగానికి నూతన భవన నిర్మాణం చేపట్టారు. గురు వారం సాయంత్ర ం అకస్మాత్తుగా స్లాబ్ కూలిపోవడంతో ఓ కార్మికుడికి గాయాలు అయ్యాయి . సమా చారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంలో గాయాల పాలైన కార్మికుడిని అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయిందని ఇంజనీరింగ్ నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు డిమాండ్ చేశారు.

## చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి

# నిధులు సమకూరుస్తాం

- వీరనారీ చాకలి ఐలమ్మ యూనివర్సిటీని దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతాం
- యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్‌ను పరిరక్షించి పునరుద్ధరణ చేస్తాం
- యూనివర్సిటీ నూతన భవన నిర్మాణ ప్రదేశాలు, నమూనాలను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని తీర్చిదిద్దడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు కావలసిన నిధులను సమకూరుస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ (కోటి ఉమెన్స్ కాలేజ్)ని సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్ ను పరిరక్షణ చేయడంతో పాటు పునరుద్ధరణ



చేయడానికి కావలసిన నిధులను ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు. మహిళా విద్యార్థులకు కావలసిన తరగతి గదులు, ల్యాబ్స్, లైబ్రరీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉండడానికి కావలసిన వసతి గృహాలు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం, అతిథి గృహం, ఆడిటోరియం, పరిపాలన విభాగానికి సంబంధించిన భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన భవన నిర్మాణ నమూనాలను తిలకించారు. ఇటీవల పునరుద్ధరణ చేసిన దర్బార్ మహల్ హెరిటేజ్ బిల్డింగును పరిశీలించారు. దర్బార్ మహల్ పై అంతస్తులో 1779 - 1947 మధ్య, హైదరాబాదులో పనిచేసిన 57 మంది బ్రిటిష్ రెసిడెంట్లకు సంబంధించిన చిత్రపటాలు, వారి పదవీ కాలంలో హైదరాబాద్ నగర రాజకీయ, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో చేసిన అభివృద్ధికి సంబంధించి ప్రదర్శించిన చిత్రపటాలను ఆసక్తిగా తిలకించారు. పూర్వపు బ్రిటిష్ రెసిడెన్సి కి సంబంధించిన చరిత్రను విజిటర్ మేనేజర్ సతీష్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆలోచన మేరకు వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో నూతనంగా నిర్వహించే భవనాలకు సంబంధించి రూపొందించిన నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఇంజనీరింగ్ అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వివరించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న గార్డెన్స్ లో పచ్చదనాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు అందరిని ఆకట్టుకునే విధంగా మూసిని అనుసంధానం చేయడానికి తయారు చేసిన ప్రతిపాదనలను ఉప ముఖ్యమంత్రి కి చూపించారు. యూనివర్సిటీలో నూతనంగా నిర్మాణం చేసే భవనాలు



రాబోయే తరాలకు వారసత్వ కట్టడాలుగా చరిత్రలో మిగిలిపోయే విధంగా ఉండాలని, ఆ విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి, యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్, ప్రిన్సిపల్ లోక పావని తదితరులు పాల్గొన్నారు.

## నేడు మిర్యాలగూడలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు సురేందర్ రాక



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 27:-** మిర్యాలగూడ పట్టణానికి తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ ఈ 28న రానున్నారని తహసీల్దార్ ఎన్. హరిబాబు, సహాయ బిసి సంక్షేమ శాఖాధికారి ఎస్తేరు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. హైదరాబాద్ నుండి బయలు దేరి మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మీటింగ్ హాలులో కులగణన, సమగ్ర కుటుంబ సర్వేపై సమీక్ష నిర్వహిస్థారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ కు తిరిగి వెళ్తారని వారు పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం...









**కోదాడ ఫిబ్రవరి 27(నవభూమి ప్రతినిధి) :**మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా పార్వతీ పరమేశ్వర కళ్యాణం బుధవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి జరిగిన మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అనంతరం స్వామివారిని, అమ్మవారిని కళ్యాణ మూర్తులుగా ముస్తాబు చేశారు. ముందుగా అమ్మవారిని పల్లకిలో, స్వామివారిని నంది వాహనం పైన వేంచింపజేసి దివిటీ ఉత్సవం, ఎదుర్కోళ్ళు కన్నుల పండుగగా జరిపారు.గ్రామస్తు లందరూ దేవాలయం దగ్గరికి తరలివచ్చారు. వేదపండితుల వేద మంత్రోచ్చారణతో గణపతి పూజా, పుణ్యాహవచనం, రక్షాబంధనం, కన్యాదానము, ప్రవర, జీలకర్ర బెల్లము, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి వైదిక క్రతువులను జరిపారు.దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, వేదపండితులు కొంకపాక పురుషోత్తమ శర్మ, మహంకాళి రాకేశ్ శర్మ, ముడుంబ విష్ణు, లక్ష్మణాచార్య మంత్రాలతో, వ్యాఖ్యానంతో కన్నుల పండువగా జరిపారు.స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను యాదా శ్రీనివాసరావు మీనా, ఉపేందర్ సంగీత,గుండపనేని వెంకటసత్యనారాయణ సునీత, కుక్కడపు కోటేశ్వరరావు కవిత దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ అమరనాయని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, నాని, గుండపనేని ప్రభాకరరావు దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, వేంకటేశ్వర్లు, సత్యనారాయణ, వీరబాబు కోటేశ్వరరావు, మధు, కొండలు, యాదగిరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పోటు నారాయణరావుకి విప్లవ జోహార్లు







**గరిడేపల్లి-నవభూమి:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామ వాస్తవ్యులు పోటు నారాయణరావు అకాల మరణం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి ఎంతో లోటని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు అన్నారు నారాయణ రావు సార్ భౌతికకాయంపై ఎర్ర జెండాను కప్పి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మేకల కనకారావు మాట్లాడుతూ నారాయణరావు తన కాలేజీ రోజులలోనే విప్లవ విద్యార్థి సంఘం పిడి ఎస్ యులో పనిచేస్తూ విద్యార్థి సమస్యల పట్ల అనేక పోరాట చేశారని ఆ తరువాత కూడా సిపిఐ ఎంఎఎల్ పార్టీకి అండగా నిలిచారని ఒకానొక సందర్భంలో తన ఉద్యోగం పోయిన పర్వాలేదు గానీ నేను పార్టీకి కట్టుబడి ఉంటానని అనేవారని తెలిపారు ఉద్యంగ చేస్తున్న సందర్భాల్లో తనపై అనేక నిర్బంధాలను ప్రయోగించిన వెనకాడ లేదని కొనియాడారు నారాయణ రావు గారి మరణం పార్టీకి ఎంతో లోటని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకు నిజ మైన నివాళులు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ సీనియర్ నాయకులు మా శెట్టి అంజయ్య చనగాని పెద్ద సాంబయ్య జనగాని లక్ష్మయ్య కామల్ల నవీన్ కమల శ్రీను హమాలి వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు సిపిఎం నాయకులు యానాల సోమయ్య టిఆర్ఎస్ నాయకులు దేవవరం బాలకృష్ణ అంబటి వెంకటయ్య ఫోటు దుర్గారావు ఫోటు వెంకటేశ్వరరావు గండు నాగేశ్వరరావు వల్లపు దాసు లచ్చయ్య మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నార

### నిధులు విడుదల చేయక.. పదేళ్ల తర్వాత ఎస్ఎల్బీసీ పనులు

# చేపట్టడంతోనే సొరంగం కూలింది

◆ కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లు పూర్తి నిర్లక్ష్యం:మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 27:**-ఎస్ఎల్బిసికి సొరంగానికి పాలకులు నిధులు విడుదల చేయకపోవడం, జాప్యం వల్లే ఎస్ఎల్బిసి నిర్మాణంలో తీవ్ర కాలయాపన జరుగుతుందని, టన్నెల్ కూలిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల ఫలితంగా అప్పటి సీఎం రాజశేఖర్రెడ్డి కాలంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు సాగు, తాగునీరు అందించేందుకు 2004-2005 లో సర్వే జరిపి రూ.2,000 కోట్ల అంచనాతో ఎస్ఎల్బీసీ పథకాన్ని రూపొందించి 2006లో ప్రారంభించారని అన్నారు. ఐదారేళ్ల లోపు ప్రాజెక్ట్ను పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణ పనులు మొత్తం సాగాయి. సుమారు 43 కిలోమీటర్ల సొరంగ మార్గంలో మరొక ఎనిమిది కిలోమీటర్ల మేర పూర్తి చేయాల్సి ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదిహేనులుగా ప్రాజెక్టును అవహేళన చేసి నిధులు విడుదల చేయకపోవడంతో ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించినప్పటికీ అధికారుల ముందు చూపు లేకపోవడంతో ప్రమాదానికి దారితీసిందని ఆయన అన్నారు. పదేళ్లుగా పనులు చేయకపోవడంతో సొరంగ మార్గంలో నీటి ఊట పరిమాణాన్ని అంచనా వేయకపోవడం, సొరంగ మార్గం మట్టి పొరల సామర్థ్యాన్ని పరీరక్షించకపోవడంతో ప్రాణ నష్టం సంభవించే పరిస్థితులు తలెత్తయని అన్నారు. జిల్లాలో 550 గ్రామాలకు తాగునీరు, 4 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎస్ఎల్బిసిని ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు డి.మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి పాల్గొన్నారు.

# హరహర మహాదేవ..శంభో శంకర

**సూర్యాపేట-నవభూమి** ఈ శివరాత్రి నుంచైనా పాలకుల్లో మార్పు రావాలని, ఇకనైనా ఈ ప్రభుత్వం ఐక్యతతో, అవగాహన పెంచుకొని అభివృద్ధి పాలన సాగించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా సూర్యాపేట పట్టణ పరిధి పిల్లలమర్రి శివాలయాల్లో ఆయన తమ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జగదీశ్రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ ఘటనపై త్వరగా క్లారిటీ తీసుకురావాలని, దీనిపై ప్రభుత్వం త్వరగా విచారణ జరిపి బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరిపై శివయ్య ఆశీస్సులు ఉండాలని, భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.రామగిరి, ఫిబ్రవరి 26 : మహా శివరాత్రి వేడుకలు ఉమ్మడి నల్లగొండ వ్యాప్తంగా బుధవారం వైభవంగా జరిగాయి. ఆలయాల్లో శివలింగాలకు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పలుచోట్ల పార్వతీ పరమేశ్వరుడి కల్యాణోత్సవాలు చేపట్టారు. స్వామివారి దర్శనానికి ఆలయాలకు భక్తులు బారులుదీరారు. ఉపవాసాలు, జాగరణతో పరమ శివుడిని కొలిచారు. శివ నామస్మరణ, భక్తి పాటలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. పలు ఆలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పూజలు చేశారు.

# కేసీఆర్, జగదీష్ నోరు అదుపులో పెట్టుకోండి.. ఖబర్దార్!

### పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 22 :**బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్, జగదీష్ నోరు అదుపులో పెట్టుకోండి ఖబర్దార్ అని టీడీపీ నాయకులు, వేములపల్లి పిఎస్సిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ హెచ్చరించారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత తెలుగుదేశం పార్టీ అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై టీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ జగదీశ్వర్ రెడ్డి స్థాయికి మించి విమర్శించడం తగదన్నారు అదేవిధంగా జగన్‌తో అంటగాగి ఈరోజు టిడిపిని అధినాయకుని చూసి రాజకీయంగా భయపడుతూ విమర్శించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే ప్రధాన భూమిక పోషిస్తారన్నారు. ఈరోజు టిఆర్ఎస్ పార్టీ తన అస్తిత్వాన్ని కోల్పోతుందని, తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణకు భయపడుతూ చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని, ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తెలుగుదేశం పార్టీ, అధినాయకుని విమర్శించడం మానుకోకుంటే వారి మనుగడ కూడా ప్రశ్నార్థకం అవుతుందన్నారు. భవిష్యత్తులో కూడా గత ఎన్నికల్లో ఏదైతే ఫలితాలు వచ్చాయో మళ్లీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికొస్తే అవే ఫలితాలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు. కృష్ణా జిల్లాలో గోదావరి జలాలను తెలంగాణ ప్రజలకు అందించకుండా స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రజల ఆర్థిక వెనుకబాటు తనానికి కారణం కేసీఆర్ ఈరోజు తెలంగాణలో 10 సంవత్సరాల పరిపాలించిన తర్వాత కూడా సెంటిమెంట్ ని రెచ్చగొడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం శాసనసభ్యుడుగా కూడా కెసిఆర్ పనికిరాడు, నిజంగా ప్రజల పట్ల మమకారం ఉంటే జగదీశ్ రెడ్డి, కేసీఆర్ లు రాజీనామా చేసి మళ్లీ ప్రజల్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షులు షేక్ రసూల్, ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 27 :**భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలలో పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు మున్సిపల్ సిబ్బంది ఆదేశించారు. పురపాలక కేంద్రంలో గురువారం మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని పారిశుద్ధం,పారిశుభ్రతపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతినిత్యం వార్డుల్లో తిరిగి చెత్త సేకరించి తడి పోడీ చెత్తను వేరు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు, వార్డుల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతినిత్యం శానిటేషన్ జరిపించే విధంగా అధికారులను ఆదేశించామని ఆయన అన్నారు. హెచ్ఎండిలో అభివృద్ధి పనులకు పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు .ఎల్ఆర్ఎస్ అప్లికేషన్, బిల్డింగ్ పర్మిషన్లను ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్ై వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# మిర్యాలగూడ డివిజన్‌లో 94.98 శాతం పోలింగ్












**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 27:–** వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ డివిజన్ లోని 11 పోలింగు కేంద్రాలలో సుమారు 94.98 శాతం ఓట్లు నమోదు అయ్యింది. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 11 పోలింగు కేంద్రాలలో 1314 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 1248 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 779 మంది పురుషులు, 535 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగు ప్రారంభం కాగా 10 గంటలకు 282 మంది ఓటు వేయగా 21.46శాతం, 12 గంటల లోపు 729 ఓట్లు వేయగా 55.48 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 1084 మంది ఓటు వేయగా 82.5 శాతం. సాయంత్రం 1248 ఓటు వేయగా 94.98 శాతం నమోదు అయ్యింది. అడవిదేవులపల్లి మండలంలో 8 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 8 మంది ఓటు వేసి 100 శాతం నమోదు కావడం విశేషం. మిర్యాలగూడ డివిజన్ మిర్యాలగూడ పట్టణంలోనే అత్యధికంగా ఉపాధ్యాయ ఓటర్లు ఉండటంతో ఉపాధ్యాయ సంఘాలు పోలింగు కేంద్రాల వద్ద టెంట్లు వేసి పోల్ చిట్లు అందజేశారు. టీజీయుటీఎఫ్, పిఆర్టియు, తపస్, టీఆర్టియు సంఘాల నేతలు ఓటు వేసేందుకు వెళ్తున్న ఉపాధ్యాయులను ఓటు అభ్యర్థించారు. ఆయా టెంట్ల వద్ద ఏర్పాటు చేసిన సంఘాల ఫ్లెక్సిలను ఎంసిసి, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ తొలగించాలని ఆదేశించడంతో తొలగించారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని పోలింగు కేంద్రాలలలో డిఎస్పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. పోలింగు ముగిసిన అనంతరం సెక్టరియల్ ఆఫీసర్, మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ పట్టణం 2 పోలింగు కేంద్రాల బ్యాలట్ బాక్సులను పోలీసు బందోబస్తు మధ్య నల్లగొండ జిల్లా కేంద్రంలోని గోదాములో అప్పగించారు.

# నైపుణ్యతే ఉన్నత భవిష్యత్తుకు బాట



**నల్లగొండ-నవభూమి :** ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి జీవితంలో ఎన్నో మలుపులు తిప్పుతుందని చెప్పడంలో సందేహం లేదు. ఇక్కడ విద్యార్థి నిర్ణయం, ప్రవర్తన జీవితం నిలబడాలా లేదా పడేయాలా అనేది తెలుపుతుంది. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యావకాశాలపై నమస్తే తెలంగాణ-కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సంయుక్తంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రగతి బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థినులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ తర్వాత సరైన నిర్ణయం తీసుకోకుంటే జీవితంలో ఫెయిల్యూర్ అవుతుందని, ఇంట ర్మీడియట్, మీడియమ్ ప్రోగ్రామింగ్ ఎర్రర్స్‌ను కరెక్ట్ చేసే హైలెవల్ ప్రోగ్రామింగ్ లక్ష్యంగా పెట్టుకొని ప్రతి విద్యార్థి తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటే జీవితం సాఫీగా ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ విద్యా విధానం, ఏయే కోర్సుల్లో ఎలాంటి సెటిల్‌మెంట్ ఉంటుంది అనే కోణంలో వివరించడంతోపాటు విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థినులు పాల్గొనగా వారిలో ఇద్దరికి లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేశారు. మరో విద్యార్థినికి తన సామర్థ్యాన్ని గుర్తించి ప్రతిభా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నమస్తే తెలంగాణ బ్యూరో ఇన్‌చార్జి మర్రి మహేందర్ రెడ్డి, ఏడీవీటీ మేనేజర్ శివ కుమార్, స్టాఫ్ ఫొటో గ్రాఫర్ ఆకాశ్, హెచ్ఆర్ కిరణ్, అన్వర్ తదతరులు పాల్గొన్నారు.ఉజ్వల భవిష్యత్‌కు పరిపూర్ణ మార్గదర్శి కేఎల్ యూనివర్సిటీ పరుగెడుతున్న పోటీ ప్రపంచానికి దీటైన వేదికగా.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పరిపూర్ణ మార్గదర్శిగా, యువతకు ఒకే సమయంలో బహుళ డిగ్రీలను అందించే ఏకైక విద్యా సంస్థ కేఎల్ యూనివర్సిటీ. ఇంటర్మీడియట్ తర్వాత జేఈఈ మెయిన్స్‌కు సంబంధించి రెండు సెషన్లుగా పరీక్షలు ఉంటాయి. వాటిల్లో 97పర్సంటైల్ దాటిన విద్యార్థులకు మా యూనివర్సిటీలో ఉచిత విద్యా అవకాశాలు ఉన్నాయి. దేశంలో ఐఐటీల్లో 58వేల సీట్లు ఉన్నాయి. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌లో 99.9పర్సంటైల్ సాధించిన వారికి ట్రిపుల్ ఐటీ హైదరాబాద్, చెన్నై లాంటి యూనివర్సిటీల్లో సీట్లు వస్తాయి. ఇంజినీరింగ్‌లో ఏఐతో పాటు ఈసీఈ, ఐటీ, సైబర్ సెక్యూరిటీ లాంటి కోర్సులు ఉన్నాయి. ఎంబీబీఎస్‌లో సీటు రాకుంటే బీ ఫార్మసీ, అగ్రికల్చర్ బీఎస్సీకి కూడా మంచి భవిష్యత్ ఉంది. దేశంలో 1,208 కళాశాలలు ఉంటే వాటిల్లో 452 కళాశాలలకు మాత్రమే న్యాక్ గుర్తింపు ఉంది.టెక్నికల్-నాన్ టెక్నికల్ కోర్సుల ప్రాధాన్యతపై అవగాహన వచ్చింది.ఇంటర్మీడియట్ తర్వాత ఇంజనీరింగ్ విద్యలో అందరు టెక్నికల్ కోర్సులపైనే దృష్టి సారిస్దారు. అయితే టెక్నికల్ కోర్సులతో పాటు నాన్ టెక్నికల్ కోర్సులు ఏంటి..వాటి వల్ల ఉపయోగమేంటి అనే కోణంలో వివరిస్తూ అవగాహన పర్చటం బాగుంది. నాన్ టెక్నికల్ కోర్సులపై నాకు ఇప్పటి వరకు పెద్దగా అవగాహన లేదు. ఈ రోజుతో పూర్తిగా వాటిపైనా అవగాహన వచ్చింది. అయితే ఇంటర్ తర్వాత ప్రతి విద్యార్దికి ఉన్నత చదువులపై అవగాహన అవసరం ఉండాల్సి ఉంది.వేరేది ఉపయోగపడదనే భావన ఉండేదిబైపీసీ చేస్తున్నామంటే ఎంబీబీఎస్ చేయాలనే తపన ప్రతి విద్యార్థికి ఉం టుంది. ఎంబీబీఎస్ సీటు కొట్టడం ఎంత కష్టమో, దానికి ఖర్చు పెట్టడం కూ డా అంతే కష్టం. ఎంబీబీఎస్ రాకున్నా ఫార్మసీ రంగంతో పాటు అగ్రికల్చర్ బీఎస్సీ ద్వారా విద్యార్థులకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయనేది నాకు ఇప్పటి దాకా అవగాహన లేదు. ఎల్ఎల్‌బీ, ఐఏఎస్ లాంటి వాళ్లు సైతం అగ్రికల్చర్ రంగం నుంచి వచ్చారంటే సంతోషంగా ఉంది. ఈ ప్రోగాం నాకు చాలా ఉపయోగపడింది.ఇంటర్మీడియట్ విద్య తర్వాత పూర్తి భిన్నం విద్యా విధానంలో ఇంటర్మీడియట్ వరకు ఒక భాగమైతే ఆ తర్వాత మరో భాగంగా చూడాలి.

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 95.83% పోలింగ్

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 27 :**ఖమ్మం నల్గొండ ఉమ్మడి వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో95.83 శాతం ఓటింగ్ నమోదు అయిందని ఇన్చార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు తెలిపారు . కాగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మండలంలో మొత్తం 48 ఓట్లు ఉండగా అందులో పురుషులు 30 , స్త్రీలు 18 మందికి ఓట్లుఉండగా ఇందులో ఒకటి డబుల్ ఓట్ నమోదయింది .కాగా మొత్తం 47 ఓట్లకు గాను 46 ఓట్లు పోలయ్యాయని ఆయన తెలిపారు. ఇందులో మహిళలు 17 పురుషులు 29 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు ఈ సందర్భంగా పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి పోలింగ్ కేంద్రానికి సంబంధించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడానికి అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ మధుసూదన్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

# పెన్‌పహాడ్‌లో విజయవంతంగా 94.23%పోలింగ్



**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 27( నవభూమి)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలలో ఉపాధ్యాయ ఎన్నికలలో 52 ఓట్ల కు గాను 49 ఓట్లు పోలైనవి. పోలైన ఓట్ల శాతం 94.23% మండలంలో పోలైన ఓట్లు .ఈ కార్యక్రమంలో సిఐ రాజ శేఖర్, ఎస్సై కాస్తాల గోపికృష్ణ, రూట్ మ్యాప్ ఎస్సై ఈ సైదులు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, మురళీధర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీకాంత్, సైదులు, ఆర్ఐ రంజిత్ రెడ్డి,లిటి పి ఆర్ టి యు విభాగంజిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర సైదాబాబు, పిడి జిల్లా బాధ్యులు ఏ నాగేశ్వరరావు, బి సక్రు ప్రధాన కార్యదర్శి, జి వెంకటేష్, సిహెచ్ రవిబాబు,టిఆర్టియు టిఎస్ విభాగం. మండల అధ్యక్షులు నంద్యాల వినోద్,ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాస్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ నెమ్మాని వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి రవీందర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సంద సైదిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎర్రం శెట్టి ఉపేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ గొల్లపూడి శ్రీకాంత్ బిజెపి విభాగం మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు, ఇంచార్జ్ లింగస్వామి, కర్నాటి కిషన్, జుట్టు కొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మామిడి శ్రీను, రాపర్తి వెంకన్న, సతీష్, దళిత మూర్చ జిల్లా అధ్యక్షులు నెమ్మది నరేష్, ు పాల్గొన్నారు.

# వంకమామిడిలో ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 27 :**శివరాత్రిని పురస్కరించుకొని వంకమామిడి గ్రామంలో వంకమామిడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వారు హాజరై క్రీడలను ప్రారంభించారు ఈ సందర్భంగా సుమారు 15 జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనగా మొదటి బహుమతిని భరత్ టీం గెలుచుకోగా, రెండో బహుమతిని పరమేష్ టీం గెలుపొందింది గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులతో పాటు నగదును అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురివి సత్యనారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ బొడిగ శంకరయ్య గౌడ్ వార్డు మెంబర్ సుర్వి శివకుమార్ గౌడ్, నాయకులు బొడిగ మల్లయ్య గౌడ్ వాకిటి పద్మా రెడ్డి ఉడతల యాదగిరి ,చుక్క యాదయ్య చుక్క నరసింహ, తీగల లక్ష్మీకాంత్ రెడ్డి, బొడిగె వెంకటేష్ గౌడ్, అమనిగంటి పరమేష్ గౌడ్, వంగాల కిషన్ గౌడ్, సుంకరి బలు గౌడ్, తదితరులు ఉన్నారు.

# మాజీ కౌన్సిలర్ సోములు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి రఘువీర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 23:-** మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ కి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కి.శే ఉబ్బపల్లి సోములు కుటుంబ సభ్యులను నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదివారం రాత్రి పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మిర్యాలగూడ పట్టణ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్స్, ఇంచార్జ్లు , కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా తూమాటి నాగిరెడ్డి ఝాన్సీ పెళ్లిరోజు వేడుక...







**కోదాడ ఫిబ్రవరి 27(నవభూమి ప్రతినిధి) :**మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి నాగిరెడ్డి ఝాన్సీ దంపతుల 25వ పెళ్లిరోజు వేడుక గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు నాయకులు, వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుక్కడుపు నాగరాజు, ఇర్ల నవరోత్తంరెడ్డి, నరసింహారెడ్డి, కుక్కడుపు సైదులు, చుక్కా బ్రహ్మం, సిద్దు ,హేమంతు, కృష్ణ రెడ్డి, చంద్రశేఖర్, డానియల్, రామదాసు, వీరేందర్, ఇస్సాకు, బుచ్చిరామయ్య, బహుదిన్, ప్రవీణ్, సాయి అఖిల్, పవన్ , చంద్రశేఖర్, పాపయ్య ,తిరుపతిరావు, శంకర్, అనిల్, తిరుమలి, పవన్ ప్రవీణు ప్రేమ్చంద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన సబ్ కలెక్టర్ అమిత్







**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 27:-** వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లా శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పోలింగు కేంద్రాలలో పోలింగు సరళిని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ గురువారం పరిశీలించారు. పట్టణంలోని బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతున్న పరిశీలించి పోలింగు సిబ్బంది సలహాలు సూచనలు చేశారు. డివిజన్ లోని వివిధ పోలింగు కేంద్రాలలో పోలింగు ప్రశాంతంగా జరిగేలా అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మిర్యాలగూడ, దామరచర్ల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లున్నారు.